తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్

శుక్రవారం
13 ఫిబ్రవరి 2026

Follow :


### కట్టుదిట్టమైన భద్రత మధ్య

# ఓట్ల లెక్కింపుకు భారీ ఏర్పాట్లు

- మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీల్లో ప్రత్యేక కేంద్రాలు సిద్ధం
- సీసీ కెమెరాలు, పోలీస్ బందోబస్తు.. 500 మీటర్ల పరిధిలో గుమిగూడకూడదు
- ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపుకు జిల్లా యంత్రాం గం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీకి మజీద్‌పూర్‌లోని శ్రీచైతన్య హైస్కూల్‌లో, మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి జగ్గంగూడలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో, ఎల్లంపేట్ మున్సిపాలిటీకి బైబిల్ కాలేజీలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో 14 టేబుళ్లతో లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు. ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్‌వైజర్, ఇద్దరు సహాయకులతో కలిపి మొత్తం 153 మంది సిబ్బంది ఉదయం 8 గంటల నుంచి లెక్కింపులో పాల్గొంటారు. లెక్కింపు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో, పోలీస్ బందోబస్తు నడుమ జరుగుతుంది. లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ప్రజల ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 500 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుమిగూడ కూడదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరిం చారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో లెక్కింపు పూర్తయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు.

### కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు ఉల్లంఘిస్తే

# కఠిన చర్యలు తప్పవు

*500 మీటర్ల పరిధిలో 5 మందికి మించి గుంపులు నిషేధం*

- 144 సెక్షన్ అమలు.. ఆయుధాలు తీసుకురావద్దు : డీసీపీ శ్రీధర్
- పాస్ లేకుండా ప్రవేశంలేదు.. నినాదాలు, ధర్నాలు, టపాకాయలు నిషేధం
- విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, బాణసంచా పేల్చడం నిషేధం



**శామీర్‌పేట, ఫిబ్రవరి 12 (జనం సాక్షి):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం జరుగుతున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద నిబంధన లు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ శ్రీధర్, ఐపీఎస్ హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉందని, 500 మీటర్ల పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండకూడదని ఉత్తర్వులు జారీ చేశారు.కౌంటింగ్ కేంద్రంగా జగ్గంగూడలోని తెలంగా ణ మైనార్టీ గురుకుల పాఠశాలను ఎంపిక చేశారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని డీసీపీ తెలిపారు. ఈ పరిధిలో ఆయుధాలు, కర్రలు, రాళ్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వస్తువులు తీసుకురావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. పాస్ లేకుండా కౌంటింగ్ కేంద్రం లోపలికి ఎవరూ ప్రవేశించకూడదని, కేంద్రం వద్ద నినాదాలు, ఆందోళనలు, ధర్నాలు, టపాకాయలు పేల్చడం, డీజే సౌండ్ సిస్టమ్స్ పెట్టడం వంటివి నిషేధించారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, అపోహలు వ్యాప్తి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఏ రకమైన విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు, బాణసంచా పేల్చడం, ఊరేగింపులు, సంబరాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి శాంతిభద్రతలను పరిరక్షించాలని డీసీపీ శ్రీధర్ కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



## శేరిలింగంపల్లిలో హైడ్రా

# మరో ముందడుగు

### 2 వేల 2 వందలకోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

- 11 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- మొండికుంటను కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్
- చెరువు చుట్టూ ఆక్రమణల తొలగింపు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :

"సమావేశపరిచి... ముందస్తు సమాచారం ఇచ్చి మరీ..."


➤ మెయిన్‌లో..


# అభివృద్ధికి అండగా.. భద్రతకు భరోసాగా!

- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం
- 'కమ్యూనిటీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకం
- సాంకేతికతతో ఆధునిక పోలీసింగ్.. జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు
- రక్తదానం, మొక్కలు నాటడం, సైక్లింగ్‌తో ఘనంగా జరుపుకున్నారు





➤ మెయిన్‌లో..


# బిఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రగతి

### సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** నిజమైన తెలంగాణ రాష్ట్ర ప్రగతి భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) తోనే సాధ్యపడుతుందని, నిజమైన ప్రజా నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని శేర్లింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్ అభివర్ణించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని కేటీఆర్ నివాసానికి తరలివెల్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ గుర్ల తిరుమలేష్ కార్య దక్షతను అభినందించారు. అనంతరం శేరిలింగంపల్లిలో మాట్లాడుతూ తన రాజకీయ జీవితం మొత్తం బిఆర్ఎస్ పార్టీకి అంకితమని, కెసిఆర్ కేటీఆర్ సేవలోని తరిస్తానని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందని, దానికి వారి కృషి ఎంతో ఉందన్నారు. కేటీఆర్ ఎంతో స్ఫూర్తిదాయక నాయకులని, గొప్ప రాజనీతిజ్ఞుడుగా అభివర్ణించారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా జయకేతనం కొనసాగాలని, ఇందుకోసం తాను శేరిలింగంపల్లి పరిధిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధీమాను వ్యక్తం చేశారు. యువతకు టిఆర్ఎస్ పార్టీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా కేటీఆర్ లాంటి యువనేతల అండదండలు, ఆశీస్సులు లభిస్తాయని తద్వారా రాజకీయంగా ఉన్నత స్థితికి చేరుకోవడానికి తప్పకుండా మార్గం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట, ఫిబ్రవరి12 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దేవుని గుడి తండా గ్రామ పంచాయతీ కి చెందిన కేతావత్ దేస్య మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేల, గ్రామ సర్పంచ్ వి. సుజాత హనుమంత్ నాయక్ 3వేల, మాజీ ఉపసర్పంచ్ వి.కిషన్ నాయక్ 2 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం: సీపీఎం




**అబ్దుల్లాపూర్మెట్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ. నరసింహ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రల్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట్‌లో కార్మికులతో కలిసి రాస్తారోకో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ, కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తీసుకురావాల్సిన చర్యలు విస్మరించి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.తదనంతరం అబ్దుల్లాపూర్మెట్‌లో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుండె శివకుమార్, ముత్యాలు, జంగయ్య, బాలరాజు, కార్మికులు జ్యోతి, కవిత, యాదమ్మ, సునీత పాల్గొన్నారు.

# మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వినయ్ కృష్ణ రెడ్డికి అభినందనలు



**ఉప్పల్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన శ్రీ వినయ్ కృష్ణ రెడ్డి గారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతూ, వినయ్ కృష్ణ రెడ్డి సమర్థవంతమైన పాలనలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పరిపాలన మరింత ప్రభావవంతంగా సాగుతుందని, ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. నగర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తన నూతన బాధ్యతల్లో వినయ్ కృష్ణ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజలకు పారదర్శకమైన మరియు సమర్థవంతమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్‌లో కలపొద్దు

- శంషాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రతిపాదించిన మూడు కార్పొరేషన్‌ల ఏర్పాటు అంశంపై వెంటనే పునరాలోచన చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా శంషాబాద్ జోన్‌ను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయకుండా, ప్రత్యేకంగా శంషాబాద్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం శంషాబా ద్‌తో పాటు రంగారెడ్డి జిల్లా ఉనికిని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని తీవ్రంగా విమర్శించారు. శంషాబాద్ జోన్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తే శంషాబాద్ మరియు రంగారెడ్డి జిల్లా ప్రత్యేక గుర్తింపు, పరిపాలనా స్వరూపం తీవ్రంగా దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని పలు పాత మున్సిపాలిటీలు ,జీహెచ్ఎంసీ పరిధిలోని సంబంధిత డివిజన్‌లను సమగ్రంగా కలిపి శంషాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ రంగ విస్తరణ, పారిశ్రామిక అభివృద్ధితో వేగంగా ఎదుగుతున్న శంషాబాద్‌కు ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. స్థానిక అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ దృష్టిని గౌరవిస్తూ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. శంషాబాద్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయకూడదని, ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ప్రజా



ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రజల హక్కులు, శంషాబాద్ ఉనికిని కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి బలమైన ఉద్యమం చేపడుతుందని మంచర్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు..

# మున్సిపల్ ఎన్నికల్లో డాక్టర్ సంపత్ కుమార్ వ్యూహాపలితం దక్కేనా....?

- పైలెట్ రోహిత్ రెడ్డికి నీడగా...మనోహర్ రెడ్డికి తోడుగా
- నేతలకు రాజకీయ గురువుగా డాక్టర్ సంపత్ కుమార్
- ప్రతి ఒక్కరి నోట డాక్టర్ సంపత్ కుమార్ మాట
- తనదైన శైలిలో విజయ అవకాశాలు అందజేశారు

**తాండూరు (జనంసాక్షి):** గడచిన ఎమ్మెల్యే ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థిగా పైలెట్ రోహిత్ రెడ్డికి అండగా డాక్టర్ సంపత్ కుమార్ ఉండి ఎన్నికల్లో విజయతీరం వైపు నడిపించారు. డాక్టర్ సంపత్ కుమార్‌కు ఎమ్మెల్యే టికెట్ అందకపోయినా ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి అండగా ఉండి విజయ అవకాశాలు అందజేశారు. ఇద్దరు నేతలకు పూర్తి మద్దతు తెలిపి విజయతీరాల వైపు నడిపించిన ఘనత డాక్టర్ సంపత్ కుమార్ కు దక్కిందని చెప్పుకోవచ్చు. అదేవిధంగా మండల స్థాయిలో కూడా ఇద్దరు నేతలు పెద్దేముల్ మండలం దారాసింగ్, యాలాల మండల బాలేశ్వర్ గుప్తలకు డాక్టర్ సంపత్ కుమార్ అన్ని తానై విజయ అవకాశాలు అందజేశారు. అయితే ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో డాక్టర్ సంపత్ కుమార్ ఆప్త మిత్రుడైన పట్లోళ్ళ నరసింహులుకు పూర్తి మద్దతు తెలుపుతున్నారు. పాట్లోళ్ళ నర్సింలు విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటే డాక్టర్ సంపత్ కుమార్ తిరుగులేని వ్యక్తిగా సమాజంలో గుర్తింపు లభిస్తుంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని డాక్టర్ సంపత్ కుమార్ గత ఆరు మాసాల నుండి కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారు. ఎలాగైనా సరే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 36 వార్డులలో బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. రాత్రి పగలు అని తేడా లేకుండా పార్టీ కోసం సమయం వృధా చేయకుండా ప్రతి ఒక్కరితో ఆచితూచి అడు



గులు వేస్తూ ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఏ వార్డులో ఎ వ్యక్తిని ఎన్నికల బరిలో ఉంటే గెలుస్తారు అనే విషయం పదే పదే చర్చించి ముందుకు సాగుతున్నారు. ప్రతి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తూ తాను బలపరిచిన వ్యక్తిని విజయతీరాల వైపు నడిపించే సత్తా ఉన్న వ్యక్తి డాక్టర్ సంపత్ కుమార్. మున్సిపల్ ఎన్నికల్లో డాక్టర్ సంపత్ కుమార్ చేస్తున్న ప్రయత్నానికి విజయ అవకాశాలు అంది వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇదేగాని జరిగితే నియోజకవర్గంలో డాక్టర్ సంపత్ కుమార్ కు తిరుగులేని నేతగా గుర్తింపు లభిస్తుంది.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

- లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జాతీయ రహదారిపై రాస్తారోకో
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకుని పీడిత ప్రజలకు మేలు చేసే విధంగా పరిపాలన సాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు.కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మిక--ప్రజా పోరాటాల ద్వారా సాధించిన పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన రావి నారాయణ రెడ్డి ఫేజ్--2 సిపిఐ పార్టీ కార్యాలయం నుండి అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రం వరకు సుమారు 400 మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న మోడీ ప్రభుత్వం నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. పాత కార్మిక చట్టాలు కార్మికుల సంక్షేమాన్ని కాపాడేవని, కొత్త లేబర్ కోడ్‌లు మాత్రం




పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయని ఆరోపించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రజలకు మరింత బలంగా అమలు చేయాలని, ఎల్ఐసీలో విదేశీ పెట్టుబడులను అనుమతించకూడదని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం నిరంతర పోరాటాలకు సిద్ధమని హెచ్చరించారు.రాస్తారోకో కారణంగా హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పోలీసులతో సిపిఐ నాయకుల మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మెట్టు మండల కార్యదర్శి కేతారాజు నర్సింహ, బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, మహిళా సంఘం నాయకులు అరుణ, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, బిఓసి నాయకులు డావుల రాములు, రమేష్ నాయక్, రవి, ఈశ్వరయ్య, యాదగిరి, కారంపొడి నర్సింహ, మధు, ననే షాప్, ఉప్పలయ్య, పేరాల గోపి, అశోక్, శోభన్, లక్ష్మి, ప్రియా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను సద్వినియోగ పరుచుకోవాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12( జనంసాక్షి)** :సోషల్ మీడియాను విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం కుత్బుల్లా కమిటీ ఆధ్వర్యంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, మోటివేషనల్ తరగతులను పద్మావతి గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఐఏఎస్ అధికారిని బాలలత తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువతకు మాజీ ఐఏఎస్ అధికారిణి బాలలత స్ఫూర్తిదాయకమన్నారు. కృషి, పట్టుదలతో తాను రెండు సార్లు సివిల్స్ సాధించడం గొప్పవిషయమని తెలిపారు. సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలకు కేటయించే సమయాన్ని బాల లత లాంటి గొప్పవ్యక్తులు ఇచ్చే సలహాలు, సూచనలను చూడాలని, వినాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మాజీ అధికారి బాలలత మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలను సృష్టించేవారిగా ఎదగాలని సూచించారు. తాను చిన్నప్పుడే పోలియోకు గురైనప్పటికీ తన లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమించానని తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లను విద్యార్థులకు వివరించారు. మనదేశం వందేళ్ళుగా అభివృద్ధి చెందుతున్న దేశంగానే చెప్పుకుంటున్నామని, అభివృద్ధి చెందిన దేశం ఎప్పుడవుతుందని ప్రశ్నించారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకోవాలంటే అది యువత చేతుల్లోనే ఉందనన్నారు. అందుకోసం యువతను తన



వంతుగా సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉన్నత లక్ష్యయాలతో యువత ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. పదవతరగతి భవిష్యత్తుకు మొదటి మెట్టుగా భావించి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థును కోరారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి జమిని కుమారి, మాజీ కార్పోరేటర్ సురేష్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.రామేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బిర్రు ఆంజనేయులు, జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, వీరన్న, శ్యాం, ట్రపసా గ్రేటర్ కుత్బుల్లాపూర్ చైర్మెన్ కోలా వెంకటేశ్ ముదిరాజ్, అధ్యక్షుడు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, కోశాధికారి శ్రీశైలం, సీనియర్ కరస్పాండెంట్స్ బలరాం యాదవ్, నర్సింహులుగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, మధుకుమార్, భూపాల్‌రెడ్డి, ధనిక్ భారత్ విద్యాసంస్థల ప్రతినిధులు అజయ్ విక్రం, గిరిబాబు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌పెట్స్ ఫ్లాగ్‌షిప్ 'క్లినిక్, బియాండ్'

### ప్రారంభించిన సినీ నటుడు జగపతి బాబు




**ఖైరతాబాద్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని తన ఫ్లాగ్‌షిప్ 'క్లినిక్, బియాండ్' సదుపాయాన్ని ప్రముఖ సినీ నటుడు జగపతి బాబు చేతుల మీదుగా ప్రారంభించి భారతదేశ పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆల్పెట్స్ ఒక కీలక మైలురాయిని నమోదు చేసిం దని ఆల్పెట్స్ వ్యవస్థాపకుడు, చీఫ్ వెటర్నరీ డాక్టర్ డాక్టర్ జస్లీన్ కౌర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆల్పెట్స్ సహ వ్యవస్థాపకుడు ఎం.తిరుమ లై, డాక్టర్ జస్లిన్ కౌర్ తోకలసి ఆయన మాట్లాడు తూ తదుపరి తరం పశువైద్య కేంద్రంగా రూపుది ద్దుకున్న ఈ కొత్త సదుపాయం, పెద్ద ఎత్తున, వ్యవ స్థీకృత విస్తరణ దిశగా ఆల్పెట్స్ అధికారిక ప్రవేశా న్ని సూచిస్తోందని అన్నారు. మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా, భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న టైర్-2,3 నగరాల్లో కి అధునాతన, స్టాండర్డ్ పెంపుడు జంతువుల ఆరో గ్య సంరక్షణ పట్ల బ్రాండ్ ముందుకు సాగుతోందని అన్నారు.

## మహాశివరాత్రి జాతర
## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి)** ఈ నెల 15 నుంచి శ్రీ లక్ష్మీవేంకటేశ్వర దేవాలయ అవరణలో ప్రారంభమయ్యే మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. జాతరకు భారీగా భక్తులు రానున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, స్నానాల గదులు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేసి, శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. స్థానికుల సహకారంతో జాతరను సజావుగా, విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి వామనా చారీ, ఈవో నరేందర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బందారి శైలజ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, రాము గౌడ్, గ్రామ పెద్దలు ఉన్నారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఘన సన్మాన



**యాచారం, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచ్ లకు అధికారులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానానంతరం వారంతా ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని సర్పంచులు కోరారు. పరస్పర సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో పురోగమిస్తాయని ఇందుకు అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. అధికారులు సర్పంచుల సమన్వయంతో గ్రామపంచాయతీలో అన్ని రంగాల్లోనూ ప్రధానంగా మౌలిక వసతుల కల్పనలను గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచులు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండ్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ న్యాయవాది
## రాజేష్ కుమార్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, పిబ్రవరి 12 (జనంసాక్షి):** కూకట్‌పల్లి సీనియర్ న్యాయవాది రాజేష్ కుమార్ జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సహచర న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కూకట్ పల్లి బార్ అసోసియేషన్ మరియు పలు బార్ కమిటీలకు వైస్ ప్రెసిడెంట్‌గా, జాయింట్ సెక్రటరీగా రాజేష్ కుమార్ అందించిన సేవలను సభ్యులు గుర్తు చేసుకున్నారు. బార్ అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. అనంతరం రాజేష్ కుమార్ మాట్లాడుతూ తనపై చూపిన ప్రేమాభిమానాలకు న్యాయవాదులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆశీస్సులు, మద్దతు ఇలాగే కొనసాగితే రాబోయే అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా సేవలందించడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.ఎల్లప్పుడూ న్యాయవాదుల ఉంటానని సోదర భావంతో పేర్కొన్నారు.




## బండారి రాజిరెడ్డి 79వ జయంతి సందర్భంగా
## విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్‌ల పంపిణీ



**ఉప్పల్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి 79వ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజల కోసమే జీవించి, పీడిత వర్గాల పక్షాన ఎల్లప్పుడూ అండగా నిలిచిన మహానాయకుడిగా బండారి రాజిరెడ్డి సేవామయమైన రాజకీయ ప్రస్థానం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోసాని పవన్ కుమార్ గారి ఆధ్వర్యంలో రామంతపూర్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్‌లను పంపిణీ చేశారు. ముందుగా స్వర్గీయ బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన బండారి రాజిరెడ్డి చూపిన మార్గమే తమకు దారిదీపమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, గణేష్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, ఆనంద్ యాదవ్, టోనీ రాపోల్, శ్రీను, మల్లేష్, ఆకాశ్, సునీల్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లు తేవడం కార్మిక ద్రోహ చర్య




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల శ్రమ దోపిడీ సాధనాలేనని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య తీవ్రంగా విమర్శించారు. శంషాబాద్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఓరుగంటి యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అమల్లో ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మిక ద్రోహ చర్య అని అన్నారు. కార్మికుల శ్రమశక్తిని యజమానులు ఇష్టానుసారంగా దోపిడీ చేయడానికి బీజేపీ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. పని గంటలను రోజుకు 8 గంటల నుండి 12 గంటలకు పెంచడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా రూపొందించిన లేబర్ కోడ్లు కార్మికుల జీవన భద్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. కావున వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు కార్మికుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రాష్ట్ర కార్యదర్శి వనం పల్లి జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మికసంగం రాష్ట్ర నాయకులు శంషా బాద్ మండల కారర్యదర్శి నర్రగిరి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిరక రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి కొత్తపల్లి మల్లేష్ దర్శన్ భవన నిర్మాణం కార్మిక సంగం మండల కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

**కాప్రా (జనంసాక్షి): నూతనంగా ఏర్పడిన మల్కాజ్గిరి కార్పొరేషన్ కమిషనర్ గా నియమితులైన వినయ్ కృష్ణారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల గుచ్చాలు శుభాకాంక్షలు తెలిపారు.**



## దేవునిఎర్రవల్లిలో 18న మామిడి పంటపై రైతులకు అవగాహన సదస్సు

**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** దేవునిఎర్రవల్లి వార్డులో ఈ నెల 18న మామిడి పంట పూత దశ, యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి రమ్య తెలిపారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు, రైతు చింపుల సత్యనారాయణ రెడ్డి తోటలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుంది. జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి కె. సురేష్, కేవీకే శాస్త్రవేత్త జి. శ్రీకృష్ణ, చేవెళ్ల డివిజన్ ఉద్యాన అధికారి కీర్తి కృష్ణ పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఈవో రమ్య కోరారు.

## లోక కళ్యాణార్థం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

### కనులార వీక్షించిన భక్తులు
### శివనామస్మరతో మారుమోగిన శివాలయం



**తాండూరు ఫిబ్రవరి 12(జనంసాక్షి):** భక్తి శ్రద్ధలతోలోక కళ్యాణార్థం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.గురువారం తాండూరు పట్టణ సమీపంలోని బసవేశ్వర నగర్ చెరువెంటి ఈశ్వర ఆలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ ఆద్యాత్మిక కార్యక్రమానికి నియోజకవర్గంలోని శివమాల ధరించిన స్వాములు, వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ యువకులు సీనియర్ నాయకులు, భక్తులు పాల్గొని శివ పార్వతుల కళ్యాణం కనులారా వీక్షించారు. కళ్యాణం అనంతరం భజనలు సంకీర్తనలు భక్తి పాటలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నేలుకొంది. పట్టణానికి చెందిన మహిళలు భక్తులు తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించిన వీక్షించిన ప్రతి ఒక్కరికి స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో పట్టణానికి చెందిన పెద్దలు, వివిధ సంఘాల సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు ఎంపికైన విద్యార్థిని



**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ పరిధిలోని హరి పూరి కాలనీలో ఉన్న ఎస్ఆర్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని తిప్పనిది రాష్ట్రస్థాయి సీఎం కప్- 2026 క్రీడా పోటీలకు ఎంపికైంది. ఇటీవల ఆగస్టు 14 , 16 తేదీలలో జరిగిన 600 మీటర్ల పరుగు పోటీలో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించిం ది.ఈ విజయంతో హనుమ కొండలో జరగనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఆమెకు అవకాశం లభించింది. విద్యార్థిని కృషి, పట్టుదల, నిరంతర శ్రమ ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని స్కూల్ ప్రిన్సిపల్ కే. శైలజ అభినందించారు.

## శాంతి భద్రతల కోసం సెక్షన్ 163 ఆదేశాలు

### ఫ్యూచర్ సిటీ కమిషనర్ జి. సుధీర్ బాబు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(జనంసాక్షి):** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతి భద్రతల కోసం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, సెక్షన్ 163 ఆదేశాలు జారీ చేశారు.నేడు ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 11:00 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో 5 మందికి మించి సమావేశం కావడం నిషేధం. ఈ ఆదేశాలు ఆమనగల్, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మరియు చేవెళ్ల ప్రాంతాల్లో అమలులో ఉంటాయి. శాంతి భద్రతల కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

# మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీల కోసమేనా

- కార్మికుల సమస్యలు పట్టవా?
- మాజీ ఎమ్మెల్సీ చెరకుపల్లి సీతారాములు



**హయత్ నగర్, (జనంసాక్షి):** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆటోనగర్ లోని వరుణ్ మోటార్స్, టాటా మోటార్స్, అశోక్ లేలాండ్, మహేంద్ర మోటార్స్, ఎస్ఆర్ఎంటి, ఐచర్, టిసిఐ, ఐలా, హమాలీ కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో బంద్ ను సంపూర్ణంగా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు హయత్ నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన సభకు మాజీ ఎమ్మెల్సీ, సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరకుపల్లి సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లా డుతూ వంద సంవత్సరాల క్రితం, కొట్లాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వారు అన్నారు. ఈ లేబర్ కోడలు అమలు జరిగితే 8 గంటల పని విధా నం పోయి 12 గంటల పని విధానం వస్తుందని, ఉద్యోగ భద్రత పోతుందని, కార్మికులు వెట్టి చాకిరి చేయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నేరుగార్చి దీనికి నిధుల కోత పెట్టి వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీల కోసమే పనిచేస్తుందని, పేద ప్రజలు, కార్మికుల సమస్యలు పెట్టావా? అని వారు ఎద్దేవా చేశారు. ట్రంప్ పెట్టిన ఆంక్షల కు ఒప్పుకొని దేశ ప్రజలకు నష్టం చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, ట్రాన్స్ పోర్ట్ జిల్లా అధ్యక్షుడు ముషం నరహరి, సిఐటియు నాయకులు నక్క అంజయ్య, బూరెల్ల భాస్కర్, కొత్తగణేష్ గౌడ్, నోముల సుదర్శన్, రాసూరి బిక్షపతి, చిట్యాల నర్సిరెడ్డి, చిట్యాల జనార్దన్ రెడ్డి, మద్దెల కృష్ణ, సుందర్ రావు, సుభద్ర, సుగుణ, ధనాజీ బిరదర్, సుధీర్, కార్మికులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరు రోజుల నైపుణ్య శిక్షణ



**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** పోటీ ప్రపంచంలో సాఫ్ట్ నైపుణ్యాలు విద్యార్థుల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేస్తాయని ప్రిన్సిపాల్ డా.సి.కాంచన లత తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఆరు రోజుల నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సిద్ధత శిక్షణ ముగింపు సందర్భంగా ఆమె మాట్లాడారు. ఫిబ్రవరి 4 నుండి 10 తేదీ వరకు తరగతులు నిర్వహించి 12న ముగింపు సభ ఏర్పాటు చేశారు. రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి వై.పవన్ మార్గదర్శకునిగా పాల్గొని సంభాషణా దక్షత, సమూహ చర్చలు, జీవన వివరాల తయారీ, ఇంటర్వ్యూ సిద్ధతపై శిక్షణ అందించారు. కార్యాలయ హక్కులు, అంతర్జాల భద్రత, వృత్తి నైతిక విలువలపై కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు నమూనా ఇంటర్వ్యూలు, ప్రాయోగిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు సరైన సిద్ధత ప్రాముఖ్యతను వివరించారు. వృత్తిభివృద్ధి సమన్వయకర్త ఏ.కవిత కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. డా.షాజహాన్ సిద్ధిఖీ, జి.మహేందర్, స్వర్ణలత సహకారం అందించారు. ముగింపు సభలో విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి దిశగా కి ఉపయోగపడిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## దివ్యంగుల వాల్ ఫోస్టర్‌ను విడుదల చేస్తున్న దివ్యంగుల సంక్షేమ అధికారులు

**శామీర్ పేట్, (జనంసాక్షి):** మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా దివ్యంగుల 2016 చట్టం కి సంబంధించిన పోస్టర్ ను గురువారం జిల్లా అధికారి శిశు సంక్షేమ ,దివ్యంగుల సంక్షేమ అధికారి శారద చేతుల మీదిగా ఆవిష్క రిం చారు. దివ్యంగులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని తెలిపారు .పరికరా లకి సంబంధించిన విషయాన్ని పరిశీలించి ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన నాగరాజు సీనియర్ అసిస్టెంట్ రాకేష్ ఎఫ్ ఆర్ ఓ ప్రజావాణి సతీష్ గౌడ్‌ని వినయ పూర్వకంగా కలిసారు. డి ఆర్ డిఓ కె. దివాకర్‌ని కలవడం జరిగింది. 18 నుంచి 30 సంవత్సరాల వారికీ ఉద్యోగా లు సకాలంగులు, దివ్యంగులకి ఉద్యోగాలు కలిపిస్తామని పేర్కొన్నట్లు తెలిపారు.



## దేశవ్యాప్త సమ్మె పిలుపుకు కదం తొక్కిన కార్మికులు

### కార్మిక సంఘం నాయకుల, కార్మికుల ప్రదర్శన




**నిజాంపేట్ ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని దేశవ్యాప్తంగా జాతీయ కార్మికులు సంఘాల పిలుపు మేరకు గురువారం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని అలీఫ్, బాచుపల్లి పరిశ్రమిక వాడల్లో పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్చందంగా బంద్ ఇవ్వడం వల్ల కార్మికులు సమ్మె లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. నిజాంపేట్, ప్రగతి నగర్ లో జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య నాయకత్వం వహించగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి, ఏఐటీయూసీ నాయకులు శివ రెడ్డి,బాబురావు, నర్సమ్మ, భాగ్యమ్మ, పుష్పమ్మ, బ్రహ్మానందం,కృష్ణ తో పాటు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దిరాజు పెద్దమ్మ శివగంగల దేవతల ఉత్సవ విగ్రహాలకు కావలి వెంకట్ రమణ 86,500 విరాళం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(జనంసాక్షి):** దైవ కార్యాలకు ముందుండి సేవలందిస్తున్న కావలి వెంకటరమణ ముదిరాజ్ పెద్దిరాజు పెద్దమ్మ శివగంగల దేవతల ఉత్సవ విగ్రహాలకు నిర్మాణార్థం కావలి వెంకటరమణ ముదిరాజు రూపాయలు 86,500 విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు దైవ కార్యాలకు ముందుండి సేవలందిస్తున్న కావలి వెంకటరమణ ముదిరాజు దాతృత్వం అభినందనీయమని వారు పేర్కొన్నారు అమ్మవారి ఆశీస్సులతో ఆయన కు మరియు ఆయన కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు.

# దేశవ్యాప్త సమ్మె పిలుపుకు కార్మికుల నుండి అపూర్వ స్పందన

సిఐటియు నేత కొంగరి కృష్ణ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, అసంఘటితరంగాల సంక్షేమం కోరుతూ దేశవ్యాప్తంగా ఇచ్చిన బంధు పిలుపుకు కార్మికులుసహా అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభించిందని సిఐటియు శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కొంగరి కృష్ణ పేర్కొన్నారు. జాతీయ సమ్మెను పురస్కరించుకొని గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంపరిధిలో మియాపూర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహంవద్ద ధర్నాలో పాల్గొని నిరసన చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నిరసనలో భాగంగా కొంగరి కృష్ణ, ఏఐటియుసి నాయకులు చందు యాదవ్, సంజీవ రెడ్డి, దానయ్య మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 29 చట్టాలుగా ఉన్నటువంటి వాటిని నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులకు తీరని నష్టాన్ని కలగజేస్తుందన్నారు. దీనివలన సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం, కార్మిక సంఘాల ఏర్పాటుకు నిరోధం, ఎనిమిది గంటలు గా ఉన్న పనివేళలను 12 గంటలు, 13 గంటలు నిర్బంధంగా పనిచేసేలా ఉండి యాజమాన్యాలకు పూర్తి అనుకూలంగా మారడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లు యావత్ దేశ కార్మిక సంక్షేమానికి గుడ్డలుపెట్టుగా మారినందున తక్షణమే భేషరతుగా వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఉందని, ఇదే విషయాన్ని దేశవ్యాప్తంగా కార్మిక లోకానికి వివరించి వారి పూర్తిస్థాయి మద్దతును కూడగట్టడం ద్వారా కార్మికుల భద్రతా సంక్షేమం కోసం సమూల మార్పులను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా ముమ్ముందు మరింత కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు.




కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ హక్కు ని కల్పించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులందరికీ 25 లక్షల నష్టపరిహారం తప్పనిసరిగా అందజేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వాటర్ బోర్డ్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఐ.ఎన్.టి.యూ.సి రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీదేవి, జయ నయం, ఏ.ఐ.టి.యూ.సి జిల్లా నాయకులు పర్వతాలు, రామకృష్ణ, శీను, రాములు, సిఐటియు జిల్లా నాయకులు మాణిక్యం, శ్రీను, పరమేష్, శాంతయ్య, దానయ్య, నారాయణ, సుల్తానా బేగం, రైతు సంఘం నాయకులు తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా జి. సృజన

**శేరిలింగంపల్లి, (జనంసాక్షి):** నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ తొలి కమిషనర్ గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి జి. సృజన గురువారం తన బాధ్యతలు స్వీకరిం చిన శుభసందర్భంగా రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ – సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సృజనను మర్యాదపూర్వ కంగా కలుసుకుని శాలువా కప్పి పూల బొకేను అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, భాస్కర్, శ్రీ కృష్ణ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరెకపూడి మాట్లాడుతూ జిహెచ్ఎం సి పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిణి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా శుభాకాంక్షలను తెలియజేయడం జరిగిందన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు ఆయన వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు ,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వివరించడం జరిగిందని, దానికి ఆమె సానుకూలంగా స్పందిస్తూ వివిధ కార్యక్రమాల ద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై స్పష్టతను సాధించి చేపట్టాల్సిన కార్యక్ర మాలలో ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తానని వివరించినట్లు గాంధీ పేర్కొన్నారు.



# నీటి బిల్లులపై ప్రజల్లో ఆగ్రహం

## అధికారుల వైఖరిపై విమర్శలు

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ పరిధిలో నీటి బిల్లుల సమస్యలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. సరైన నీటి సరఫరా లేకపోయినా అధిక మొత్తంలో బిల్లులు జారీ చేస్తున్నారని పలువురు నివాసులు ఆరోపిస్తున్నారు. గురువారం మాజీ కౌన్సిలర్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సమావేశం లో బీఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో పలు కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కొన్ని ప్రాంతాల్లో లెక్కలు స్పష్టంగా చూపించకుండా అదనపు రుసుము లు విధిస్తున్నారని, బకాయిలు చెల్లించకపోతే నీటి కనెక్షన్లు నిలిపివేస్తామని హెచ్చరికలు ఇస్తున్నారని బాధితులు వాపోతున్నా రు. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాల సభ్యులు మాట్లాడుతూ, గతంలో స్థానిక సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన పైప్‌లైన్‌లు, మురుగునీటి వ్యవస్థల ఖర్చులను ఇప్పుడు మళ్లీ ప్రజలపై మోపడం సబబు కాదని పేర్కొన్నారు. నీటి సరఫరా వివరాలు, మీట ర్ రీడింగ్ లెక్కలు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఇక కొందరు ప్రతినిధులు బకాయిల చెల్లింపుకు విడతల విధానం అమలు చేయా లని అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారమే తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. త్రాగునీరు ప్రాథమిక హక్కు కావడంతో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. నీటి బిల్లులపై స్పష్టమైన లెక్కలు, సరఫరా వివరాలు ప్రకటించి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బీరప్ప, ధనరాజ్, నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, లక్ష్మణ్ రావు, భాను చందర్, మొహమ్మద్ ఆరిఫ్, శ్రీలక్ష్మినగర్ సుమ నళిని కాలనీ వాసులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులు

దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కమ్యూనిటీలో సీనియర్ సిటిజన్స్ సభ్యుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆఫీస్ కాబిన్ ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి మార్గదర్శకులని, వారి అనుభవాలు యువతకు ప్రేరణనిస్తాయని వారు తెలిపారు. వృద్ధులు సౌకర్యంగా సమావేశాలు నిర్వహించుకునేందుకు, తమ సమస్యలను చర్చించుకునేందుకు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ ఆఫీస్ కాబిన్ ఉపయోగపడుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. హయత్ నగర్ డివిజన్‌లో ప్రతి వర్గం ప్రజల అభివృద్ధి కోసం సమానంగా కృషి చేస్తున్నామని, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, సీనియర్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు ఎల్లప్పుడు అండగా ఉంటా

తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో గార్డెన్ పార్కు వద్ద రోడ్డుకు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండటం వలన రాకపోకలకు అంతరాయం కలగడం, వాహనదారులు, కాలనీ వాసులకు అసౌకర్యం ఏర్పడుతున్నదని స్థానికులు మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత ఎలక్ట్రికల్ ఏ ఈ ఖాద్రి తో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ విద్యుత్ స్తంభాన్ని అనుకూలమైన మరో ప్రదేశానికి మార్చాలని అధికారులకు వారు సూచనలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని, కాలనీవాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు నర్సింహా, కాలనీ వాసులు గఫూర్, గడ్డం సత్యనారాయణ, దేవా గౌడ్, బీజేపీ నాయకులు అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అసిస్టెంట్ లైన్ మెన్ శ్రావణ్ కుమార్ గౌడ్ , కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈర్లపల్లి పాఠశాలకు ఆట వస్తువుల విరాళం

**చేవెళ్ల, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సెవెన్‌టీన్ థౌసండ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఉయ్యాలా, స్లయిడ్, క్లైంబింగ్ వంటి ఆట సామగ్రిని గురువారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ...సర్పంచ్ ముత్తంగి లావణ్య రాజశేఖర్ ప్రత్యేక కృషితో ఈ సహాయం అందించారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. సర్పంచ్ లావణ్య రాజశేఖర్ మన ఊరు మనబడి కింద ఇప్పటికే అభివృద్ధి పనులు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయాకర్, వార్డు సభ్యులు రాఘవేందర్ గౌడ్, ఉస్మాన్, అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



# సమ్మెతో స్తంభించిన చర్లపల్లి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు
- పారిశ్రామికవాడలో పనులు నిలిపివేత
- కేంద్ర కార్మిక చట్టాలపై సంఘాల తీవ్ర ఆగ్రహం



**కాప్రా,ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :** దేశవ్యాప్త సమ్మె లో భాగంగా చర్లపల్లి పారిశ్రామికవాడలో కార్మికుల నిరసన ర్యాలీలు కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు గురు వారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు చర్ల పల్లి పారిశ్రామికవాడలో విస్తృత స్పందన లభించింది. వివిధ పరిశ్రమల కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లు పెద్దఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల పని నిలిపివే తతో పరిశ్రమల కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులు భంగం కలిగిస్తాయని విమర్శించారు. విద్యుత్ (సవరణ) బిల్లు--2025, వి.బి.జి--రామ్ జి చట్టం, నూతన జాతీయ విత్తన చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం ఎఫ్డీఐ నిర్ణయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వరంగ సంస్థలను ప్రైవేటీకరించకూడదని, కనీస వేతనాన్ని రూ.26వేలుగా నిర్ణయించాలని కోరారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి హక్కులు కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని నాయకులు తెలిపారు. ఎం.వి.యాక్ట్--2019లో ఇబ్బందికర నిబంధనలు సవరించాలని డిమాండ్ చేశారు. 'పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప' అంటూ కార్మికులు నినాదాలు చేశారు. సమ్మె శాంతియుతంగా కొనసాగినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బి.వి.సత్యనారాయణ, సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.శ్రీనివాస్ రావు, కొండల్ రెడ్డి, ఏఐటియుసి నాయకులు శంకర్ రావు, నర్సింహా, ఐఎఫ్ టియు నాయకులు శివబాబు, ఎపిరాక్ ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.మణికంఠ, గందూరి ఫుడ్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.రవీందర్ రెడ్డి, ఎస్ పిఎం పవర్ టెలికాం ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నరసింహా, టికిల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.బాలరాజ్, శివప్రా క్రేన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఆశీష్ క్రేన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, హైక్యూబ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి 3డి ఫోమ్ కట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం, టికిల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వరరావు, ఐడీఏ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్మికులతో పాటు పెద్ద సంఖ్యలో పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

## పూలపల్లి గ్రామంలో ఆధునిక పంటలపై రైతులకు అవగాహన సదస్సు

- తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ శాస్త్రవేత్త..!!
- బి రాజు, మధు శేఖర్..!!



**నవాబుపేట్, ఫిబ్రవరి 12 (జనంసాక్షి):** నవాబు పేట్ మండలం పరిధిలోని పోలపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం రైతు విజ్ఞాన కేంద్రం అవగాహన సదస్సును గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి మహేంద్ర రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో గురువారం రైతులు ఆధునిక పద్ధతులపై అవగాహన సదస్సు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వికారాబాద్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై పూలపల్లి గ్రామంలో అవగాహన మరియు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి. రాజా మధు శేఖర్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుకు తేలిక పాటి నేలలు ఎంతో అనుకూలమని తెలిపారు. సాధారణ పత్తి సాగులో కూలీల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, అధిక సాంద్రతలో యాంత్రికరణ పద్ధతిలో పత్తి విత్తుకోవచ్చని చెప్పారు. దీని వలన విత్తనాలు సరైన లోతులో పడటం ద్వారా మొలక శాతం మెరుగుపడుతుందని, అలాగే వరుసల మధ్య మరియు మొక్కల మధ్య 90 ఐ 15 సెంటీమీటర్ల దూరంతో విత్తుకోవచ్చని వివరించారు. అలాగే అధిక సాంద్రత పత్తిలో చేపట్టాల్సిన కలుపు యాజమాన్యం, పెరుగుదల నియంత్రణ మందులు, ఎరువుల మోతాదు మరియు నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. అధిక సాంద్రత పద్ధతిలో పంట కాలం తక్కువ సమయంలో పూర్తవుతుందని, తద్వారా గులాబీ రంగు పురుగు ఉధృతిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి. రాజేశ్వర్ రెడ్డి అధిక సాంద్రత పత్తిలో ఆశించే వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు, తలమాడు తెగులు అలాగే వివిధ రకాల ఆకుమచ్చ తెగుళ్ల లక్షణాలు ,వాటి యాజమాన్య చర్యలను రైతులకు వివరిం చారు. పత్తిలో వినియోగించే లింగాకర్షణ బుట్టల గురించి , వాటిని పొలాల్లో ఎలా అమర్చుకోవాలో కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా అధిక సాంద్రత పత్తికి అనువైన రకాలు , వాటి గుణగణాల గురించి రైతులకు తెలియజేశారు. తదుపరి వ్యవసాయ అధికారి జ్యోతి మాట్లాడుతూ, రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు.రైతులకు పంటల సాగులో మేలైన రకాలను సూచించాలని తెలిపారు. అలాగే రైతులు సాగు చేసే పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి చేత పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు ,శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను పాటించి మేలైన దిగుబడులను పొంది ఆర్థికంగా స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భాను వ్యవసాయ విస్తరణ అధికారి ఆదిల్,యంగ్,ప్రొఫెషనల్స్ సల్మాన్, కేశవ కృష్ణ, కీర్తన రెడ్డి పాల్గొన్నారు.

## డుపాంట్ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో మణికొండ పాఠశాలలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రారంభం




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి12, (జనంసాక్షి):** పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో డుపాంట్ సిఎస్ఆర్, సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియాతో కలిసి మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నీటి శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని డుపాంట్ ఇండియా కంట్రీ ప్రెసిడెంట్ సంజీవ్ ఖేతర్పాల్ ప్రారంభించారు. కార్యక్రమానికి సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ నాయక్, స్థానిక అధికారులు, విద్యార్థులు హాజరయ్యారు.ఈ ప్లాంట్ ద్వారా సుమారు 500 మంది విద్యార్థులు, సిబ్బందికి నిరంతర స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది. పాఠశాలలో గంటకు 200 లీటర్ల నీటిని శుద్ధి చేసే రెండు ప్లాంట్లు, అలాగే 500 లీటర్ల నిల్వ ట్యాంక్ ఏర్పాటు చేశారు. సంజీవ్ ఖేతర్పాల్ మాట్లాడుతూ, పరిశుభ్రమైన తాగునీరు విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, వారి ఏకాగ్రత, విద్యా ఫలితాలను పెంచుతుందని పేర్కొన్నారు. పూనమ్ సేవక్ మాట్లాడుతూ, ఈ ప్లాంట్ ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నుంచి విద్యార్థులకు రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రారం భోత్సవంలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత, స్వచ్ఛమైన తాగునీటి ప్రాముఖ్యతపై నాటిక ప్రదర్శించారు. అవగాహన కోసం పాంప్లెట్లు కూడా పంపిణీ చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో డుపాంట్ సిఎస్ఆర్ హైదరాబాద్‌లోని మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాలలు, బౌన్‌పల్లి బాలికల ఉన్నత పాఠశాలలో కూడా ఇలాంటి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. దేశవ్యాప్తం గా శుభ్రమైన మరుగుదొడ్లు, చేతుల పరిశుభ్రత కార్యక్రమాలకు కూడా సంస్థ మద్దతు అందిస్తోంది.

## జాతీయ సమ్మె సందర్భంగా కీసరలో కార్మికుల భారీ నిరసన ర్యాలీ

- కార్మిక హక్కుల పరిరక్షణకు డిమాండ్
- నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ పిలుపు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జాతీయ సమ్మె సందర్భంగా కీసర మండల కేంద్రంలో కార్మికులు భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కీసర చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి, అక్కడి నుంచి కీసర సర్కిల్--01 కార్యాలయం వరకు కార్మిక ర్యాలీ నిర్వహించినట్లు సీఐటీయూ కీసర మండల కమిటీ కార్యదర్శి బంగారం నర్సింగరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలు, హక్కులను బలహీన పరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ ఉపాధి భద్రత కల్పించాలని, కనీస వేతనాన్ని నెలకు 26 వేల రూపాయలకు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అందరికీ కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని, ఉద్యోగ భద్రతతో పాటు పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు.రోజుకు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రతి మున్సిపల్ కార్మికునికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అవసరమైన కిట్లు అందించాలని కోరారు. విధుల్లో ఉండగా మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో కీసర, గోధుమకుంట, కరీంగూడా, రాంపల్లి దాయరా ప్రాంతాలకు చెందిన మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. సీఐటీయూ కీసర మండల నాయకులు చింతకింది అశోక్, సుదర్శన్, భాగ్య, పోచయ్య, లలిత, నికిత, సుశీల, మణెమ్మ, పెంటమ్మ, పుష్పలత, బాలమ్మ, లీలమ్మ, లక్ష్మీనరసింహ, భద్రమ్మ, భద్రయ్య, జాన్ మోషా, అరుణ, అశ్విని, మైసయ్య, సునీత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన



**శంకర్ పల్లి, (జనంసాక్షి):** మండలంలోని మహాలింగాపురం అనుబం ధం గ్రామమైన బయన్న గూడ గ్రామంలో గురువారం సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి మరియు పంచాయతీరాజ్ ఏఈ నందకిషోర్ ఆధ్వర్యంలో నూతన డ్వాక్రా మహిళ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...డ్వాక్రా సంఘాలు ఉన్నప్పటికీ తమ గ్రామంలో డ్వాక్రా భవనం లేదని గ్రామంలోని డ్వాక్రా సంఘాలు తమ దృష్టికి తీసుకువచ్చారని సంబంధిత అధికారులతో చర్చించి మంజూరు కావడంతో డ్వాక్రా భవనాన నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్,వార్డు మెంబర్లు ఏనుగు గోవర్ధన్ రెడ్డి,చేకూర్త రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ భవాని యాదగిరి, భవాని విట్టల్, శశికాంత్, రామ్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.